PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 173 | 27 ఆదివారం సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# పోలీసులంటే భయం కాదు..

# ప్రజలకు భరోసా కల్పించాలి...!



- క్రమశిక్షణ, నిజాయితీ, మానవత్వంతో విధులు నిర్వహించాలి
- దీక్షాంత్ పరేడ్ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత
- యూనిఫాం గౌరవంతో పాటు బాధ్యతను కూడా ఇస్తుంది: జిల్లా కలెక్టర్
- ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలి: జిల్లా ఎస్పీ
- శిక్షణ పూర్తి చేసుకున్న 521 మంది నూతన కానిస్టేబుళ్లకు, సిబ్బందికి అభినందనలు

సిద్దవటం ప్రజా సీమ

పోలీసు విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, ధైర్యం, మానవత్వం ఎంతో కీలకం. పోలీసు యూనిఫాం ప్రజలకు భరోసా కల్పించేలా పనిచేయాలి. పోలీసులంటే భయం కాదు.. ప్రజలకు భరోసా అనే భావన ప్రజల్లో కలిగేలా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, వైఎస్సార్ కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత నూతన పోలీసు కానిస్టేబుళ్లకు పిలుపునిచ్చారు. బాకరాపేటలోని ఏపీఎస్పీ 11వ బెటాలియన్ పోలీసు పరేడ్ మైదానంలో శనివారం 521 మంది నూతనంగా శిక్షణ పూర్తి చేసుకున్న పోలీసు కానిస్టేబుళ్ల దీక్షాంత్ పరేడ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జి మంత్రి సవిత హాజరుకాగా, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్ల నుంచి మంత్రి గౌరవ వందనం స్వీకరించారు. ఈ దీక్షాంత్ పరేడ్ కార్యక్రమంలో తొమ్మిది నెలల ప్రాథమిక శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 521 మంది కానిస్టేబుళ్లు ఈ పరేడ్‌లో పాల్గొన్నారు. వీరిలో కడప పోలీసు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన 194 మంది సివిల్ ఎస్‌సీటీపీసీలు, 11వ బెటాలియన్‌కు చెందిన 327 మంది ఏపీఎస్పీ కానిస్టేబుళ్లు ఉన్నారు.







## ఏపీ, కర్ణాటక పెద్దల ఆజ్ఞలను పాటిస్తూ ఇక్కడి నాణ్యమైన బొగ్గును ఆ రాష్ట్రాలకు తరలిస్తున్నారు: జగదీశ్ రెడ్డి

- విద్యుత్ రంగాన్ని రేవంత్ ప్రభుత్వం నాశనం చేసిందన్న జగదీశ్ రెడ్డి
- వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి రేవంత్ డైవర్షన్ డ్రామాలు ఆడుతున్నారని విమర్శ
- విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని డిమాండ్



కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇచ్చిన హామీల అమలులో రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందని, సాగు, తాగునీటితో పాటు విద్యుత్ రంగంలోనూ అరాచకం సృష్టిస్తోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఎప్పుడూ డైవర్షన్ డ్రామాలు ఆడుతుంటారని దుయ్యబట్టారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తిపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని, ఏకంగా 40 లక్షల టన్నుల బొగ్గును మాయం చేశారని సంచలన ఆరోపణలు చేశారు. ఏపీ, కర్ణాటక ప్రభుత్వాల పెద్దల ఆజ్ఞలను పాటిస్తూ ఇక్కడి నాణ్యమైన బొగ్గును ఆ రాష్ట్రాలకు తరలిస్తున్నారని దుయ్యబట్టారు. ...మిగతా 2 లో...

## గణేశ్ నిమజ్జనం సక్సెస్..

### పోలీసులతో కలిసి డ్యాన్స్ చేసిన సీపీ సజ్జనార్

- హైదరాబాద్‌లో ప్రశాంతంగా ముగిసిన గణేశ్ నిమజ్జనం
- విజయవంతమైన బందోబస్తుతో పోలీసుల సంబరాలు



హైదరాబాద్ నగరంలో గణేశ్ నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తును విజయవంతంగా నిర్వహించడంతో పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తన సిబ్బందితో కలిసి సంబరాలు జరుపుకున్నారు. నిమజ్జన ప్రక్రియ ముగిసిన అనంతరం, తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ కింద పోలీసు సిబ్బందితో కలిసి సీపీ సజ్జనార్ నృత్యం చేశారు. ...మిగతా 2 లో...

### కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు..

## ప్రభుత్వం కీలక ప్రకటన

- అక్టోబర్ 5న సీడబ్ల్యూసీకి డిజైన్లు సమర్పించనున్న అధికారులు

కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు నవంబర్ రెండో వారంలో ప్రారం భం కానునాన చేశారు. హైదరాబాద్‌లో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పనుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు.

...మిగతా 2 లో...

# హత్యరాల భక్తుల ఆనంద హేళ,,

- ఘనంగా గిరి ప్రదక్షణ, గంగా హారతి,,,
- భారీగా హాజరైన భక్తులు,,,
- గంగా హారతి కార్యక్రమాలు నిర్వహించిన టిడిపి ఇంచార్జ్ జగన్మోహన్ రాజు,,,







ప్రజాసీమ

# సీపీఎస్ రద్దుపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలి

## - ఎస్టీయు జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు శివారెడ్డి,మధుసూదన డిమాండ్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఉద్యోగ,ఉపాధ్యాయుల ప్రధాన సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి,సీపీఎస్ రద్దుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఎస్.టి.యు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అంకం శివారెడ్డి,పోకల మధుసూదన కోరారు.బి.కొత్తకోట మండలంలోని ఉన్నత పాఠశాలలలో సభ్యత్వ నమోదులో భాగంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగ,ఉపాధ్యాయ వర్గాలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వేతన సవరణ కమిటీ ఏర్పాటు,పెన్షన్ విధానం వంటి కీలక అంశాలపై ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.పీఆర్సీ కమిటీకి సంబంధించిన ప్రక్రియను జాప్యం లేకుండా పూర్తి చేయుటకు వీలుగా వెంటనే కమిటీ ఏర్పాటు చేస్తు ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు.వేతన సవరణకు సంబంధించిన అంశాలను ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి,వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.పెరుగుతున్న జీవన వ్యయం,ఆర్థిక భారాలను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులకు న్యాయమైన వేతన సవరణ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.పీఆర్సీ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణను ప్రకటిస్తే ఉద్యోగ,ఉపాధ్యాయుల్లో నెలకొన్న అనిశ్చితి తొలగుతుందని అన్నారు.సీపీఎస్ రద్దు అంశం ఉద్యోగ,ఉపాధ్యాయ వర్గాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన సమస్యగా ఉందని వారు పేర్కొన్నారు.సీపీఎస్ విధానం వల్ల భవిష్యత్ పెన్షన్ భద్రతపై ఉద్యోగుల్లో ఆందోళన ఉందని,ఈ అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు.సీపీఎస్ రద్దు విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని,ఉద్యోగ సంఘాలతో చర్చించి కార్యాచరణ రూపొందించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్లు భాస్కర్ రెడ్డి,సుబ్బారెడ్డి జిల్లా నాయకులు గుర్రంకొండ నరసింహులు,శివారెడ్డి మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సోమేశ్వర్,హమీద్ తదితరులు పాల్గొన్నారు.



# సేవా సంకల్ప అభియాన్‌లో విద్యార్థుల ప్రతిభ

## - చిత్రలేఖనాలతో వికసిత భారత్‌పై అవగాహన

**చక్రాయపేట ప్రజాసీమ:**

మండలంలోని ఉప్పలవాండ్లపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు దేశ అభివృద్ధిపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయని, విద్యార్థులు ఒక్కొక్కరు ఒక్కో అంశాన్ని ఎంచుకుని చక్కటి చిత్రాలను రూపొందించి తమ ప్రతిభను ప్రదర్శించారని అభినందించారు. ముఖ్యంగా వికసిత భారత్--2047, విజన్ ఆఫ్ డెవలప్డ్ ఇండియా, సౌర వ్యవస్థ, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రవేశపెట్టిన పీఎం శ్రీ పాఠశాలలు, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే పరీక్షా పే చర్చా కార్యక్రమం, ప్రజలకు చేరువగా ఉండి సలహాలు, సూచనలు అందించే మన్ కీ బాత్ తదితర అంశాలపై విద్యార్థులు చిత్రాలను రూపొందించి ప్రదర్శించారు. దేశ ప్రగతి, అభివృద్ధిపై విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ మాస్టర్ వెంకట సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



# రెండు బైక్‌లు ఢీ..

**రాజంపేట (ప్రజా సీమ):**

రాజంపేట బైపాస్ రోడ్డులో రెండు బైక్‌లు ఢీ.. ముగ్గురికి తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం.. తిరుపతికి తరలింపు రాజంపేట పట్టణంలో శనివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో రాంనగర్ కు చెందిన బోయ వీరన్న (25) కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం క్షతగాత్రులను కోసం తిరుపతికి తరలించారు.ఈ ఘటనపై రాజంపేట పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# పోలీసులంటే భయం కాదు.. ప్రజలకు భరోసా కల్పించాలి...!

మొదటిపేజీ తరువాయి

**పోలీసు వ్యవస్థకు కానిస్టేబుళ్లే వెన్నెముక : మంత్రి సవిత**

పోలీసు వ్యవస్థకు కానిస్టేబుళ్లే వెన్నెముక అని అన్నారు. దీక్షాంత్ పరేడ్ కేవలం ఒక పరేడ్ మాత్రమే కాదు.. శిక్షణార్థి నుంచి బాధ్యతాయుతమైన పోలీసు సిబ్బందిగా మారే కీలక ఘట్టం అన్నారు. క్రమశిక్షణ, సమన్వయం, ఆత్మవిశ్వాసం, విధి పట్ల అంకితభావాన్ని చాటిన నూతన కానిస్టేబుళ్లు ఇకపై ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించనున్నారు. సుమారు 6 వేల మంది కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియలో అనేక అడ్డంకులను అధిగమించి నియామకాలు చేపట్టామని మంత్రి సవిత తెలిపారు. శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు ఇచ్చే నెలవారీ స్టైపెండ్‌ను రూ.4,500 నుంచి రూ.12 వేలకు పెంచామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 21 శిక్షణా కేంద్రాల్లో సుమారు 5,800 మంది కానిస్టేబుళ్లు శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. పోలీసులు చట్టాన్ని గౌరవిస్తూ, ప్రతి ఒక్కరినీ సమానంగా చూస్తూ విధులు నిర్వర్తించాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు, బలహీన వర్గాల రక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోలీసు సిబ్బంది ప్రజల సమస్యలను ఓపికగా విని, మానవీయ దృక్పథంతో స్పందించాలన్నారు. ఉపాధ్యాయులపై కొందరు దుష్ప్రచారం చేయడం, వారి వ్యక్తిగత విషయాలను ప్రస్తావిస్తూ అవమానకరంగా మాట్లాడటం వల్ల వారు తీవ్రంగా బాధపడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడడంతోపాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు, సాంకేతిక ఆధారిత నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వంటి కొత్త సవాళ్లు పోలీసుల ముందున్నాయని మంత్రి అన్నారు. అందువల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంతోపాటు కొత్త చట్టాలపై నిరంతరం అవగాహన పెంచుకోవాలని సూచించారు. కాలానుగుణంగా.. పరిణతి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అలవర్చుకోవాలన్నారు.పోలీసు యూనిఫారంలో తన బిడ్డను చూడాలని, సమాజాన్ని రక్షించడంలో తమబిడ్డ కూడా ఒక బృహత్తర బాధ్యతను నిర్వహించేలా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. పౌరుషాలకు, ప్రేమాభిమానాలకు, ప్రాణాలకు ప్రాణాలు ఫణంగా పెట్టె స్వభావం ఉన్న ఈ రాయలసీమ గడ్డపై 11వ బెటాలియన్ లో ఉన్నతమైన ఆశయాలతో, ప్రజల్లో రక్షణపై విశ్వాసాన్ని నపుతున్న సమగ్రమైన దీక్షణను అందిస్తున్న పోలీసు అధికారులకు సగర్వంగా అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వం పోలీసు రక్షణ రంగం పటిష్టత కోసం రూ.9.165 కోట్లు బడ్జెట్ ను కేటాయించిందన్నారు. అలాగే సమాజంలో నిరంగతర రక్షణ కల్పన దిశగా ఈగల్ వింగ్, ప్రత్యేకంగా మహిళలు, చిన్నారుల ఆత్మ రక్షణ కోసం "శక్తి" యాప్ ని సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖను మరింత దృఢతరం చేసే ఉద్దేశ్యంతో, సమాజ శ్రేయస్సు కోసం రక్షణ రంగంలో అడుగిడాలనుకునే యువతకు ఉద్యోగ అవకశాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 6050 పోస్టులను విడుదల చేసి... మరో రెండువేల అదనపు ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అలాగే.. పోలీసు కుటుంబాల శ్రేయద్దు కోసం పోలీసు బీమా సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.

**యూనిఫాం గౌరవంతో పాటు బాధ్యతను కూడా ఇస్తుంది: కలెక్టర్**

నూతన కానిస్టేబుళ్లకు దీక్షాంత్ పరేడ్ ఒక కొత్త బాధ్యతాయుతమైన ప్రయాణానికి శ్రీకారం చుడుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. తొమ్మిది నెలల కఠిన శిక్షణ అనంతరం నేడు ప్రజాసేవలోకి అడుగుపెడుతున్న ప్రతి కానిస్టేబుల్ తన విధి పట్ల అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. "పోలీసు యూనిఫాం గౌరవాన్ని మాత్రమే కాదు.. గొప్ప బాధ్యతను కూడా ఇస్తుంది. మీరు చేసే ప్రతి పని పోలీసు శాఖ ప్రతిష్ఠతో ముడిపడి ఉంటుంది. ప్రజలతో మర్యాదగా, నిష్పక్షపాతంగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలన్నారు. బాధితులకు అండగా నిలిచి, చట్టాన్ని కాపాడుతూ ప్రజలకు భద్రత కల్పించాలని కలెక్టర్ సూచించారు. సమాజంలో రక్షణ శాఖ ద్వారా సహాయం కోరేవారు చాలా మంది ఉంటారని పోలీసుశాఖపై వారికున్న నమ్మకాన్ని, రక్షణ, సాయం చేస్తారని మీపై పెట్టుకున్న విశ్వాసాన్ని కొమ్ము చేయకుండా.. సమాజ సేవ చేయడానికి.. ప్రభుత్వం మీకందిస్తున్న గొప్ప అవకాశాన్ని ప్రతి యువ పోలీసు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం సమాజంలో ఎంతోమంది సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి బాధ్యులవుతున్నారని.. అలాంటి వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ నేరాల నుండి అమాయక ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను పోలీసు యంత్రాంగం గౌరవప్రదంగా స్వీకరించాలని సూచించారు. సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీసులు నిరంతరం నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. "క్రమశిక్షణతో విధి.. నిజాయితీతో సేవ.. మానవత్వంతో ప్రజలకు రక్షణ" అనే స్ఫూర్తితో పనిచేయాలని నూతన కానిస్టేబుళ్లకు పిలుపునిచ్చారు.

**ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలి: జిల్లా ఎస్పీ**

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ 9 నెలల శిక్షణ పూర్తి చేసుకుని పోలీసు విధుల్లోకి అడుగుపెడుతున్న నూతన కానిస్టేబుళ్లు శిక్షణలో నేర్చుకున్న క్రమశిక్షణ, సమయపాలన, శారీరక దారుఢ్యం, విధి నిర్వహణ నైపుణ్యాలను సేవలో కొనసాగించాలని సూచించారు. "ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రధాన బాధ్యత అన్నారు. పోలీసు యూనిఫారం అనేది కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదని ప్రతి పరిస్థితిలో సంయమనంతో వ్యవహరిస్తూ చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయాలన్నారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరించి వారి విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలన్నారు. మీ విధి నిర్వహణలో నిజాయితీ, అంకితభావం, ధైర్యం ఎప్పుడూ ముందుండాలన్నారు. నేరాల స్వభావం మారుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు, సాంకేతిక పరిజ్ఞానం, మాదకద్రవ్యాల నియంత్రణ తదితర అంశాలపై నిరంతరం అవగాహన పెంచుకోవాలన్నారు. పోలీసు సేవలో ప్రతి రోజు కొత్తగా నేర్చుకునే అవకాశమేనని, ప్రజా సేవను గర్వంగా భావించి విధులు నిర్వర్తించాలని సూచించారు.

**అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి పురస్కారాలు..**

దీక్షాంత్ పరేడ్ సందర్భంగా శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన కానిస్టేబుళ్లకు మంత్రి సవిత, కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పురస్కారాలు అందజేసి అభినందించారు. అనంతరం నూతన కానిస్టేబుళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ బెటాలియన్ కమాండెంట్ ఆనంద్ రెడ్డి, కడప డీటీసీ డీఎస్పీ అబ్దుల్ కరీం, బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రాజశేఖర్, పోలీసు అధికారులు, జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నత అధికారులు, వివిధ కేటగిరీలకు చెందిన పోలీసు, బెటాలియన్ సిబ్బంది, శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ పిఆర్వో వెంకట్ యాదవ్ వ్యాఖ్యాతగా వ్యవహరించి కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా సాగించారు.

మొదటిపేజీ తరువాయి

# హత్యరాల భక్తుల ఆనంద హేళ,,

**రాజంపేట, (ప్రజాసీమ)**

హత్యరాల లో శనివారం సాయంత్రం భక్తుల ఆనంద హేల మధ్య గిరి ప్రదక్షణ, గంగా హారతి కార్యక్రమాన్ని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు చేతుల మీదుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాజంపేట నియోజకవర్గం ప్రముఖ పుణ్యక్షేత్రమైన హత్యరాల మహా క్షేత్రంలో శనివారం సాయంత్రం హర హర మహాదేవ అనే భక్తుల నినాదాలతో హత్యరాల పుణ్యక్షేత్రం మారుమోగింది. హత్యరాల దేవస్థానం కార్యవర్గ కమిటీ ఆధ్వర్యంలో టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు సారథ్యంలో గిరి ప్రదక్షిణ, గంగా హారతి కార్యక్రమాన్ని భారీగా హాజరైన భక్తులు మధ్య అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించి ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ఎంతో చరిత్ర మరియు మహిమగల హత్యరాల త్రేతేశ్వర స్వామి ఆలయంలో గంగా హారతి గిరి ప్రదక్షిణ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రముఖ పుణ్యక్షేత్రంగా హత్యరాలకు అన్ని రంగులను ఏర్పాటు చేసి ఆ హారహర మహాదేవుడు ఇచ్చిన అవకాశాన్ని తాను ఈ మహా పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి పరిచి సద్వినియోగపరచుకుంటానని, రాజంపేట ప్రజలకే కాకుండా చుట్టుపక్క ప్రాంతాల ప్రజలకు కూడా హత్య రాల పుణ్యక్షేత్రం మహా క్షేత్రంగా దర్శనమిచ్చే రోజులు అది దగ్గరలోనే ఉన్నాయని, అందుకే హత్యరాల అభివృద్ధికి కట్టుబడి ఇక్కడికి వచ్చే భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేసేలా కృషి చేస్తున్నామని ఆయన తెలియజేశారు. అందరి సహకారంతో ఇకపై గిరి ప్రదక్షణ, హారతి కార్యక్రమాలను అన్ని పుణ్యక్షేత్రాలకు దీటుగా హత్యరాలలో నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం:

## రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

**పజాసీమ.**

దొరల పాలనను ధిక్కరించి, వెట్టి చాకిరి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఆమెకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేసిందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె నిర్భయంగా పోరాడారని పేర్కొన్నారు. సామాజిక వివక్ష, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం అణగారిన ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పిలుపునిచ్చారు.



# ఖైరతాబాద్ లో పోటీ చేస్తాం.. నా ఫాంహౌస్ కబ్జా భూమి కాదు: కవిత

కేవలం క్లరికల్ తప్పుల పేరుతో ఓట్లు తొలగిస్తున్నారనే విమర్శలున్నాయని, బీజేపీని ప్రసన్నం చేసుకునేలా ఈ కుట్ర జరుగుతోందన్న చర్చ ప్రజల్లో నడుస్తోందని ఆమె ఆరోపించారు.ఆదిలాబాద్ రిమ్స్‌లో వరుసగా చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలు గాడితప్పుతున్నాయని, ప్రభుత్వం వాటిని తక్షణమే చక్కదిద్దాలని డిమాండ్ చేశారు. నిమ్స్, నీలోఫర్ వంటి పెద్ద ఆసుపత్రులలో మంత్రులు స్వయంగా ఫోన్ చేసినా బెడ్లు దొరకని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 11 రకాల ఆరోగ్య పథకాలకు కనీస బడ్జెట్ కేటాయించలేదని, ఆరోగ్యశ్రీ బకాయిలను కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని దుయ్యబట్టారు.ప్రభుత్వ ఆసుపత్రులను మంత్రులు పట్టించుకోవడం మానేశారని విమర్శించిన కవిత... జిల్లాల కలెక్టర్లు క్రమం తప్పకుండా హాస్టళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేయాలని సూచించారు. ఐటీడీఏకు కేంద్రం నుంచి వచ్చిన నిధుల్లో ఏకంగా 70 శాతం నిధులను ఖర్చు చేయకుండా వృథా చేశారని ఆరోపించారు. కోఠి ఆసుపత్రిలో మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తామన్న ప్రతిపాదనను గత బీఆర్ఎస్ హయాంలోనే అడ్డుకున్నారని గుర్తుచేశారు.తన ఫామ్‌హౌస్‌పై వస్తున్న ఆరోపణలను కవిత పూర్తిగా ఖండించారు. తనది ఎలాంటి కబ్జా భూమి కాదని, ఇనాం లేదా అసైన్డ్ భూమి అంతకంటే కానేకాదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై, ఇతర ప్రతిపక్ష నేతలపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుల ఫామ్‌హౌస్‌లకు వెళ్లిన పెద్దలు అప్పట్లో ఎందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె ప్రశ్నించారు.

# డా.మన్మోహన్ సింగ్ కి భారతరత్న ప్రధానం చేయాలి

## - ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

దేశ మాజీ ప్రధాని, పద్మవిభూషణ్ డా.మన్మోహన్ సింగ్ కి భారతరత్న ప్రధానం చేయాలని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి కోరారు. శనివారం డా.మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ చరిత్రలోనే మన్మోహన్ సింగ్ ఒక విలక్షణమైన, విశిష్టమైన రాజకీయ నాయకుడని కొనియాడారు. ఆర్బీఐ గవర్నర్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ ఛైర్మన్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, ఆర్థికమంత్రి, దేశ ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలు చేశారన్నారు. మిస్టర్ క్లీన్, స్థితప్రజ్ఞుడని, ఉపాధిహామీ, విద్యాహక్కు, సమాచార హక్కు, గృహహింస నిరోధకం తదితర చట్టాలు మన్మోహన్ సింగ్ పాలనలోనే అమల్లోకి వచ్చాయన్నారు. దేశ ఆర్థిక క్లిష్ట పరిస్థితుల్లో సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ సూత్రాలతో దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించిన ఆర్థిక మాంత్రికుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి అలివేలమ్మ, నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వెంకటేష్, బద్రీ, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా షణ్ముగం జన్మదిన వేడుకలు!

**పుంగనూరు ప్రజా సీమ:**

పట్టణంలోని తెలుగు తల్లి వృద్ధాశ్రమం నందు శనివారం జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షణ్ముగం జన్మదిన వేడుకలను ఆ సంఘ నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుకుమార్ బాబు అన్నమయ్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రెడ్డప్ప సుబ్రహ్మణ్యం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు, కేకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీసీల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న యోధుడు మా ప్రియతమ నేత రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి షణ్ముగం ఆ వెంకటేశ్వర స్వామి వారి కృపాకటాక్షాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో జీవించాలని కోరుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలు!

**పుంగనూరు ప్రజాసీమ :**

పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వద్ద చాకలి ఐలమ్మ131 వ వర్ధంతి వేడుకలు ఆ సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ లాంటి గొప్ప వ్యక్తి పుట్టిన చాకలి కులం లో మేము పుట్టడం మాకందరికీ గర్వకారణమని,ఒక సాధారణ మహిళగా పుట్టి, అసాధారణమైన ధైర్యంతో అన్యాయాన్ని ఎదుర్కొన్న గొప్ప పోరాట యోధురాలు అని ,తన హక్కుల కోసం, పేదలు అణగారిన వర్గాల గౌరవం కోసం ఆమె చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి కూడా ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు .అన్యాయం ముందు తలవంచకూడదు... హక్కుల కోసం ధైర్యంగా నిలబడాలి అనే సందేశాన్ని తన జీవితంతో చాకలి ఐలమ్మ మనకు చూపించారని,ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆమెకు అందించే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు రమేష్ బాబు, హేమంత్, నాగరాజ, శ్రీనివాసులు, డేగల రమణ, గంగాధర్, మురగేష్, రమేష్, నాగరాజ, మణి, నారాయణ, రెడ్డి, శివ, కుమార్, డిసి రమణ, రెడ్డెమ్మ , సివి రాములు తదితరులు పాల్గొన్నారు.




# సర్క్యులర్ 01/2019ని అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి

## - సర్క్యులర్‌ను ఉల్లంఘిస్తున్న అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి

## - ఆర్టీసీలో ఖాళీగా ఉన్న 15 వేల పోస్టుల భర్తీ చేయాలి

## - ఇయు రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదర్ రావు డిమాండ్






**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఆర్టీసీ ఉద్యోగులకు రక్షణగా ఉన్న ఉద్యోగ భద్రత సర్క్యులర్ 01/2019ను రాష్ట్ర వ్యాప్తంగా కచ్చితంగా అమలు చేయాలని,వీసీ అండ్ ఎండీ ఆదేశాలను సైతం పట్టించుకోకుండా సర్క్యులర్‌ను ఉల్లంఘించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీపీటీడీ (ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదని, ఉద్యోగులపై ఏకపక్ష చర్యలకు పాల్పడితే ఇయు చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.శనివారం మదనపల్లి పట్టణంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో ఏపీ పీటీడీ (ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ అన్నమయ్య జిల్లా విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎస్.పి.బాబు అధ్యక్షతన,జిల్లా కార్యదర్శి బి.సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ ఉద్యోగులపై చర్యలు తీసుకునే సందర్భాల్లో ఉద్యోగ భద్రత సర్క్యులర్ 01/2019లోని నిబంధనలను అధికారులు తప్పనిసరిగా పాటించాలన్నారు.సర్క్యులర్ అమలుపై వీసీ అండ్ ఎండీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో ఎక్కడైనా వాటిని ఉల్లంఘిస్తే ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు.ఉద్యోగ భద్రత సర్క్యులర్ అమలు ఉద్యోగులకు ఎవరో ఇచ్చే రాయితీ కాదు. అమల్లో ఉన్న నిబంధనలను గౌరవించడం అధికారుల బాధ్యత అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం విజయవంతంగా కొనసాగాలంటే పెరిగిన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీలో బస్సులు,సర్వీసులు,సిబ్బందిని పెంచాలని దామోదరరావు కోరారు.మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతోపాటు వా రు సురక్షితంగా,సౌకర్యవంతంగా, సమయానికి గమ్యస్థానాలకు చేరుకునేలా అవసరమైనన్ని బస్సులు అందుబాటులో ఉంచినప్పుడే పథకానికి నిజమైన సార్థకత చేకూరుతుంద న్నారు.పరిమిత బస్సులు,పరిమిత సిబ్బందితో పెరిగిన ప్రయాణికుల రద్దీని నిర్వహించాల్సి రావడంతో ఆర్టీసీ ఉద్యోగులపై పనిఒత్తిడి కూడా పెరుగుతోందన్నారు.అందువల్ల ప్రభుత్వం తక్షణమే 4 వేల కొత్త బస్సులను సమకూర్చి అవసరమైన కొత్త సర్వీసులను ప్రారంభించాలని,అలాగే ఆర్టీసీలో ఖాళీగా ఉన్న సుమారు 15 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి డ్రైవర్లు,కండక్టర్లు,మెకానికల్ సిబ్బందితోపాటు అన్ని కేటగిరీల్లో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.అవసరమైన ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీయే కొనుగోలు చేసి,ఆర్టీసీ సిబ్బందితోనే నిర్వహించాలని దామోదరరావు డిమాండ్ చేశారు.ప్రైవేటు ఆపరేటర్ల ద్వారా ఎలక్ట్రిక్ బస్సులను నిర్వహించే విధానాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు.ఆర్టీసీ ఆస్తులు,డిపోలు,రూట్లు ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలని,ప్రైవేటు ఆపరేటర్ల ద్వారా ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై మళ్లీ ఆలోచిస్తే ఉద్యోగ సంఘాల జేఏసీగా ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు.ఎలక్ట్రిక్ బస్సుల ప్రైవేటు ఆపరేటర్ల కోసం మూసివేసిన విద్యాధరపురం ,గుంటూరు-2,నెల్లూరు-2,మంగళం డిపోలను,ఆరు నెలల్లో పునఃప్రారంభిస్తామని ఆర్టీసీ జేఏసీకి వీసీ అండ్ ఎండీ ఇచ్చిన హామీ మేరకు వెంటనే పునఃప్రారంభించే చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశానికి హాజరైన మదనపల్లి 1అండ్ 2 డిపోల ఇయు గౌరవాధ్యక్షులు,తెలుగుదేశం పార్టీ నాయకులు యన్.నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) మాట్లాడుతూ నిరంతరం ఆర్టీసీ ఉద్యోగుల హక్కులు,సౌకర్యాలు సాధన కోసం పనిచేస్తున్న ఆర్టీసీ ఇ.యు బలపర్చిన అభ్యర్థులను సిసియస్ ఎన్నికల్లో గెలిపించుకోవలసిన అవసరం ఉందని,ఇ.యు అభ్యర్థుల గెలుపు కోసం పూర్తిగా సహకరిస్తానని నాగూర్ వలి హామీ ఇచ్చారు.ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈయు ముందు వరుసలో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.డిసెంబర్‌లో జరగబోయే సీసీఎస్ ఎన్నికలను ప్రతి ఇ.యు కార్యకర్త ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని,వ్యక్తిగత భేదాభిప్రాయాలకు తావులేకుండా సమిష్టిగా పనిచేసి ఇ.యు బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని రాజశేఖర్ పిలుపునిచ్చారు.మన ఐక్యతే మన బలం - ఉద్యోగుల హక్కుల పరిరక్షణే ఇ.యు లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఇ.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ఎన్.బి.రెడ్డి,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎన్.వి.కుమార్,కడప జోన్ జోనల్ కార్యదర్శి ఎన్.రాజశేఖర్,జోనల్ నాయ కులు వి.టి.నాథ్,జి.సుబ్రహ్మణ్యం,జిల్లా నాయ కులు పివి.భయారెడ్డి,కెవి. రమణ, మధు,జివి రమణ,చలమారెడ్డి,బి.శరత్ బాబు,ఏఎస్.అలి,సెల్వి,కె.ఎల్.దేవి,సుగుణ ,శారద,రాయచోటి,పీలేరు,పుంగనూరు,మదనపల్లి-1 అండ్ 2 డిపోల అధ్యక్ష,కార్యదర్శులు, వర్కింగ్ ప్రెసిడెంట్స్, గ్యారేజ్ సెక్రటరీలు,ట్రెజరర్స్,డిపో నాయకులు, మెయింటెనెన్సు కమిటీ మెంబెర్,ముఖ్య కార్యకర్తలు,ట్రాఫిక్ అండ్ గ్యారేజి ఉద్యోగులు,సిసిఎస్ డెలిగేట్లు,మహిళలతో సహా సుమారు 400 మంది ఇ.యు శ్రేణులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో పర్యటించిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు

## - మర్యాదపూర్వకంగా కలిసిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు







**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలోని రహదారులు మరియు భవనముల శాఖ అతిథి గృహము నందు రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిటీ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు,చల్ల మధుసూదన రావుని మదనపల్లి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ బాలలకు సంబంధించిన పలు బాలల సమస్యలను కమిటీ సభ్యుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ముఖ్యంగా పంచాయతీ స్థాయిలో వివాహాల రిజిస్ట్రేషన్ పటిష్టంగా జరిగేటట్లు గ్రామ/వార్డు బాలల రక్షణ కమిటీలను నిర్మాణం జరిపి,ఆ కమిటీలు పటిష్టంగా పనిచేసేటట్లు మరియు బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేసే లైన్ డిపార్ట్మెంట్స్ తో కన్వర్జెన్సీ మీటింగులు క్రమంగా నిర్వహించేటట్లు చర్యలు తీసుకొని బాలల సమస్యలు పరిష్కారాన్ని కృషి చేయాలని కోరుతూ కమిటీ సభ్యులకు వినతి పత్రం అందజేశారు.ఈ సమస్యలు సమంజస మైనవేనని గ్రామస్థాయి నుండి కమిటీలను పునఃనిర్మాణము చేపట్టి,బలోపేతం చేసి పటిష్టంగా పనిచేసేటట్లు చర్యలు తీసుకుంటామని ,కన్వర్జెన్సీ మీటింగ్ నిర్వహించడానికి మరియు పంచాయతీ స్థాయిలో వివాహాల నమోదు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యేటట్లు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఫోర్డ్ సంస్థ రూపొందించిన బాల్యవివాహాలు మరియు విద్య యొక్క ఆవశ్యకత గురించి రూపొందించిన పోస్టర్ని విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్,చైతన్య సర్వీస్ సొసైటీ ఎంపీ ఆనందన్,కవితా రాణి,గ్రామజ్యోతి సొసైటీ సుభద్ర,గుడ్ నైబర్స్ సొసైటీ నాగేశ్వరరావు,ఫోర్డ్ సంస్థ సిబ్బంది పిసి నిర్మల,ప్రభావతి, సుభాషిణి,స్వర్ణకుమారి,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మల్లికా సిద్ధు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్,ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని విజయవాడలో శనివారం అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి,మదనపల్లి జనసేన నాయకురాలు,శివాలయం డైరెక్టర్ చామంచుల మల్లికా సిద్ధు దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు.ముందుగా వీరిని మంత్రి ఎంతో ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.అనంతరం మల్లికా సిద్ధు మాట్లాడుతూ మంత్రి నాదెండ్ల మనోహర్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన నేత అని,జనసేన పార్టీ బలోపేతానికి ఆయన కృషి అమోఘమన్నారు.పౌరసరఫరాల వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని,రేషన్ కార్డుదారులకు సులభంగా రేషన్ సరుకులు అందేలా చర్యలు చేపట్టారని కొనియాడారు.ఆయన సూచనలు,సలహాలు రాజకీయంగా తనకు ఎంతో దోహదపడతాయని,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగి,త్వరలో జరుగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన అభ్యర్థులు గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తామని వారు స్పష్టం చేశారు.





ప్రజాసీమ

# కాకమాను రాజశేఖర్ మృతి వైఎస్సార్సీపీకి తీరని లోటు

## - మదనపల్లెలో ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో సంతాప సభ

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పట్టణంలోని బెంగళూరు బస్టాండ్ అవెన్యూ రోడ్డు నందు గల వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో శనివారం అన్నమయ్య జిల్లా ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు కాకమాను రాజశేఖర్ సంతాప సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు అశ్రు నయనాల మధ్య నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ కాకుమాను రాజశేఖర్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి నిర్విరామ సేవలు అందించారని కొనియాడారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని, ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే వారి కుటుంబానికి అన్నమయ్య జిల్లా ఎస్సీ సెల్ తరుపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సంతాప సభలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చుక్కా అంజనప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప, ఎస్సీ సెల్ కార్యదర్శి హరి, మదనపల్లె నియోజకవర్గ అధ్యక్షులు ప్రసాద్ బాబు, పీలేరు నియోజకవర్గం అధ్యక్షులు రాజన్న, పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షులు బ్యాంక్ రెడ్డెప్ప, జిల్లా కార్యదర్శి జాలా మహేష్, మాజీ ఎంపీపీ వెలుగు చంద్ర, రాష్ట్ర విద్యార్థి విభాగం జాయింట్ సెక్రెటరీ హేమంత్ కుమార్, జిల్లా సోషల్ మీడియా ప్రతినిధి మోరుపురి మహేష్, పీలేరు నియోజకవర్గ ఆర్టీఐ అధ్యక్షులు మద్దిరేవుల మల్లికార్జున, మున్సిపల్ ఏరియా సెక్రెటరీ నాగమణి, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్, రామసముద్రం మండల సెక్రెటరీ అంబరీష్, నాయకులు శేషాద్రి, నరసింహులు, నిస్సార్, లక్ష్మీనారాయణ, బోయకొండ శ్రీను, రెడ్డి బాబు, వాసు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# మాలమహానాడు మండల మహిళా అధ్యక్షురాలు,

## ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు సుశీలమ్మ మృతి.. అంత్యక్రియలకు హాజరైన సామాజిక సంఘాల నాయకులు...

**కలకడం ప్రజా సీమ:**

కలకడ మండలం కొత్తపల్లి కీ చెందిన మాల మహానాడు మండల మహిళా అధ్యక్షురాలు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు సుశీలమ్మ మృతి చెందారు. ఆమె మృతిపట్ల పలువురు సామాజిక సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. కొత్తపల్లిలో నిర్వహించిన సుశీలమ్మ అంత్యక్రియలకు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట నరసింహులు, పి.వి. రమణ, కోలా నిరంజన్, మద్దెల మోహన్ తదితరులు హాజరై ఆమె భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుశీలమ్మ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని, ఆమె మృతి సామాజిక వర్గాలకు తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. మాల మహానాడు నాయకులు మహిళా ప్రతినిధులు, స్థానికులు అంత్యక్రియల్లో పాల్గొని ఆమెకు తుది వీడ్కోలు పలికారు.



# ఇడ్లీ తయారీలో ప్లాస్టిక్ వాడకంపై ఫిర్యాదు

## - ఆహార భద్రత నిబంధనలు పాటించాలి

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక పట్టణంలోని పలు హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాల్లో ఇడ్లీల తయారీలో ప్లాస్టిక్ షీట్లు, ప్లాస్టిక్ పదార్థాలను వినియోగిస్తున్నారని పేర్కొంటూ స్థానికులు అందెల రఘునాథ్ రెడ్డి, కదిరి మహేష్, గోవిందు నీలకంఠ, సింగం హరీష్‌రెడ్డి లు డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి (డీడీవో), వేంపల్లె గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ వెంకట సుబ్బయ్య, ఎంపీడీవో కుళాయమ్మ సమక్షంలో డిప్యూటీ ఎంపీడీవో రమణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఇడ్లీలను ఆవిరిపై ఉడికించే సమయంలో ప్లాస్టిక్ పదార్థాలు అధిక ఉష్ణోగ్రతకు గురై ఆహారంతో నేరుగా తాకుతున్నందున ప్రజారోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వేంపల్లె, పరిసర ప్రాంతాల్లోని హోటళ్లు, రెస్టారెంట్లను తనిఖీ చేసి, ఆహార తయారీలో ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ పదార్థాలు సురక్షితమైనవేనా అనే విషయాన్ని పరిశీలించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు సురక్షితమైన ప్రత్యామ్నాయ పదార్థాల వినియోగంపై ఆహార వ్యాపారులకు అవగాహన కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.



# మండల స్థాయి క్రీడల ఎంపికలకు షెడ్యూల్ విడుదలసెప్టెంబర్ 30న గేమ్స్, అక్టోబర్ 1న అథ్లెటిక్స్ఎంపికలు

**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:**

తిరుపతి జిల్లా క్రీడాశాఖ అధికారుల ఆదేశాల మేరకు పుల్లంపేట మండల స్థాయి విద్యార్థుల క్రీడల ఎంపిక పోటీల షెడ్యూల్ విడుదలైంది. మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లకు ఈ మేరకు సమాచారం అందించారు. సెప్టెంబర్ 30న వత్తలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గేమ్స్ ఎంపికలు, అక్టోబర్ 1న అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి అండర్-14, అండర్-17 బాలురు, బాలికల విభాగాల్లో ముగ్గురు బాలురు, ముగ్గురు బాలికలు మాత్రమే ఎంపికలకు హాజరు కావాలని సూచించారు. ఎంపికలకు హాజరయ్యే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం మండల క్రీడల కోఆర్డినేటర్ నూకల చంద్రకుమార్ జడ్పీహెచ్ఎస్, పీవీజీ పల్లిను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# బోయిన పల్లి లో వికసిత్ భారత్ పై పోటీలు..

## గ్రామంలో నషా ముక్త్ ర్యాలీ...

**రాజంపేట (ప్రజా సీమ):**

రాజంపేట మండలం కొత్త బోయినపల్లి పీఎం శ్రీ ఎస్ జె ఎస్ ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సేవాసంకల్ప్ అభియాన్ లో భాగంగా చిత్రలేఖనం, వకృత్య పోటీలను నిర్వహిం చారు. ప్రధానో పాధ్యురాలు కె భారతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 25 కోట్ల పిల్లల కళల భారతదేశం అనే అంశంపై ఈ పోటీలు నిర్వహించి నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన చిత్రాలను అధికారుల ఆదేశాల మేరకు వేదిక పై ప్రదర్శించారు. ఇందులో డ్రాయింగ్ లో వై.విజయ లక్ష్మీ 9 వతరగతి ఏ సెక్షన్, కె.కీర్తి రాజేశ్వరి 9 వతరగతి బి సెక్షన్, ఇ.నీహారిక 9 వతరగతి ఏ సెక్షన్, వకృత్వ పోటీల్లో యం. రాందేశ్ బాబు పదవ తరగతి బి సెక్షన్, గోపిక పూర్ణిమ నైన్త్ క్లాస్ ఏ సెక్షన్, ఎన్.అన్నమయ్య సెవెంత్ క్లాస్ బి సెక్షన్ లు వరుసగ ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచారు. అలాగే నషా ముక్త్ లో భాగంగా పొగాకు, మద్యం మరియు మాదకద్రవ్యాల రహిత అవగాహన కార్య క్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వ హించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యం.ఓబులేసు, బి.శేష గిరిపి.జనార్ధన్, పి.శ్రీ రాములు, శివ ప్రసాద్ గౌడ్, ఎస్.ప్రభాక ర్రావు, విజయ భాస్కర్, అనిల్, యం.చెన్న కేశవులు, సువర్ణసుందరి, అమరావతి, మధువాణి, ప్రణవి, డి.శ్రీనివాసులు ఆచారి, యం.సాయినాథ్, ప్రశాంత్, సి.ఆర్.పి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రం లో పోషణమాసోత్సవాలు !

**పుంగనూరు ప్రజా సీమ :**

పట్టణంలోని నాన్ బాల్ వీధి అంగన్వాడి కేంద్రం నందు నిర్వహించిన పోషణ మాసోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విశ్రాంత డి.ఎస్.పి సుకుమార్ బాబు పాల్గొన్నారు. మండలంలోని క్రి ష్ణమరెడ్డిపల్లి, ఉలవలదిన్నె అంగన్వాడి కేంద్ర లో సిడిపిఓ రాజేశ్వరి రూరల్ మండలం బిజెపి నాయకులు శ్రీనివాసులు రెడ్డి విజయ్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాల గురించి తెలియజేశారు . ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సుగుణ అంగన్వాడీ కార్యకర్త లు, అంగన్వాడి మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# తల్లి--బిడ్డ ఆరోగ్యమే లక్ష్యంగా అంగన్వాడీ ఉత్సవాలు

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

పుల్లంపేట మండలం రామక్కపల్లె అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ జయలక్ష్మి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులకు అనుబంధ పోషకాహారం ప్రాముఖ్యతపై ఐసీడీఎస్ ద్వారా అందిస్తున్న అనుబంధ పోషకాహారం, తల్లి--శిశు ఆరోగ్య సంరక్షణ, సమతుల ఆహారం అవసరంపై వివరించారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయ, అంగన్వాడీ టీచర్ విజయ, హెల్పర్, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



# జిల్లా ఇంచార్జి మంత్రి జనార్దన్ రెడ్డిని కలిసిన రామకృష్ణ ఆచారి

**మదనపల్లె (ప్రజా సీమ) :**



అన్నమయ్య జిల్లా ఇంఛార్జ్ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని మదనపల్లె పట్టణానికి చెందిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి శనివారం రాయచోటిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తు న్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ప్రత్యేకంగా ప్రశంసించారన్నారు. ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన సహాయ, సహకారాలతో నిర్విరామంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. త్వరలో జరుగబోవు మున్సిపల్ ఎన్నికల్లో అన్నిస్థానాలలో కూటమి



# రాష్ట్రవ్యాప్తంగా బీసీవై పార్టీ సమన్వయ కమిటీల నియామకం!

**పుంగనూరు ప్రజా సీమ :**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ రాష్ట్ర, ఉమ్మడి జిల్లా సమన్వయ కమిటీలను అధికారికంగా ప్రకటించామని ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ విస్తరణ, భారీ చేరికలు, కేడర్ సమన్వయం, ప్రజా సమస్యలపై పోరాటం, స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడమే ఈ నియామకాల ప్రధాన లక్ష్యం అని, నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి

## జిల్లా ఇంచార్జ్ మంత్రిని కోరిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

**రాజంపేట (ప్రజా సీమ):**

పార్లమెంట్ కేంద్రమైన రాజంపేట నియోజకవర్గ, మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాజంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కర్ణాటకం చంగల్ రాయుడు కోరారు. శనివారం కడప జిల్లా సిద్ధవటం మండలంలోని 11 వ బెటాలియన్ లో నిర్వహించిన దీక్షంత్ పెరేడ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇంచార్జ్ మంత్రి సవితమ్మను రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అంతేకాకుండా నియోజకవర్గంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతను దృష్టిలో పెట్టుకొని పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా బోయనపల్లెలో ఉన్నటువంటి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించి పనులు చేపడితే రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది అన్నారు. అంతేకాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకే పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా అవసరమైన నిధులను కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి, సంజీవరావు, రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు





# 11వ బెటాలియన్ "దీక్షాంత్ పరేడ్"లో మంత్రి సవితమ్మ ను కలిసినా డాక్టర్ నవీన్ కుమార్

**రాజంపేట (ప్రజా సీమ)**

సిద్ధవటంలోని 11వ బెటాలియన్‌లో అత్యంత వైభవంగా నిర్వహించిన "దీక్షాంత్ పరేడ్" (పాసింగ్ అవుట్ పరేడ్) కార్యక్రమం జరిగినది. ఈ వేడుక లో మంత్రి శ్రీమతి సవితమ్మతో డాక్టర్ నవీన్ కుమార్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాజంపేట మున్సిపాలిటీలో ప్రస్తుత పరిపాలనా పరిస్థితులు, అభివృద్ధి విధానాల గురించి మంత్రికి వివరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో చైర్మన్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తే, పార్టీ విజయానికి శ్రమిస్తానని, తప్పకుండా గెలిచి తీరుతానని ఆయన కోరారు. దీనిపై మంత్రిగారు సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు.



# భాకరాపేట శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామిని దర్శించుకున్న టిడిపి నాయకులు

టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి

స్టేట్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు

సింగల్ విండో చైర్మన్ దశరథ రామానాయుడు (దశ )

**సిద్ధవటం ప్రజా సీమ**

మండలంలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు శనివారం ఉదయం ఆంజనేయ స్వామిని దర్శించుకోవడం జరిగిందని టిడిపి నాయకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం రోజు భాకరాపేట లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దర్శించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర, టిడిపి యువ నాయకులు తుర్ర ప్రతాప్ నాయుడు, నాగం నరసింహారెడ్డి, హరి, తదితరులు టిడిపి నాయకులు పాల్గొన్నారు





# కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మకు ఘనస్వాగతం





రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి జగన్మోహన్ రాజు

రాజంపేట నియోజకవర్గం నాయకులు

**సిద్ధవటం ప్రజా సీమ**



సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో శనివారం ఉదయం తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి జగన్మోహన్ రాజు, కడప జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సవితమ్మకు గజమాలతో ఘన స్వాగతం పలికారు రాజంపేట నియోజవర్గం సిద్ధవటం మండలానికి .బాకరాపేటలోని ఏపీఎస్పీ 11వ బెటాలియన్ పోలీసు పరేడ్ మైదానంలో శనివారం 521 మంది నూతనంగా శిక్షణ పూర్తి చేసుకున్న పోలీసు కానిస్టేబుళ్ల దీక్షాంత్ పరేడ్ 11వ బెటాలియన్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులకు, జగన్మోహన్ రాజు కూటమి నాయకులతో ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేయడం జరిగిందని కూటమి నాయకుడు తెలిపారు ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గం కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# డిప్యూటీ ఎంపిడిఓ సమక్షంలో మురికి కాలువలు శుభ్రం

## - ప్లాస్టిక్ వ్యర్థాలను కాలువల్లో వేయరాదు

**వేంపల్లె ప్రజాసీమ:**

డిప్యూటీ ఎంపిడిఓ రమణయ్య సమక్షంలో పారిశుధ్య కార్మికులు మురికి కాలువలను శుభ్రపరిచారు. శనివారం వేంపల్లె పట్టణంలోని ప్రధాన కాల్వల్లో పెరుకుపోయి ఉన్న చెత్త చెదారంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ప్రజలు నిరుపయోగంగా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్వల్లో వేయడం వల్ల మురికి నీరు కాల్వల్లోనే నిలిచిపోవడం.. దీంతో దుర్వాసన వెదజల్లుతోందన్నారు. ప్రజలు కూడా బాధ్యతగా ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్త సేకరణ వాహనాల్లో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మి పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా, పారిశుధ్య మేస్త్రీ మల్లికార్జున, సిబ్బంది పాల్గొన్నారు.



# మిట్స్ యూనివర్సిటీలో ఎన్.సి.సి క్యాడెట్స్ సెలక్షన్స్

## - హాజరైన ఆఫీసర్ కమాండింగ్ లెఫ్టినెంట్ కల్నల్ ఎన్.దీపక్ సింగ్






**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎన్.సి.సి క్యాడెట్ల ఎంపికలను యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించి ,ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశారని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు 35(ఏ) ఆంధ్ర బెటాలియన్‌కు చెందిన ఆఫీసర్ కమాండింగ్ లెఫ్టినెంట్ కల్నల్ ఎన్.దీపక్ సింగ్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ పి.లోగనాథం ఆధ్వర్యంలో ఈ ఎంపిక ప్రక్రియను నిర్వహించారు.ఈ ఎంపికలకు బి.టెక్ మొదటి సంవత్సరం నుంచి 78 మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు.ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు దేహదారుఢ్య పరీక్షలు,పరుగు పందేలు తదితర పరీక్షలు నిర్వహించారు.వీటిలో ప్రతిభ కనబరిచిన మొత్తం 38 మంది విద్యార్థులను ఎన్.సి.సి. క్యాడెట్లుగా ఎంపిక చేశారు.ఎంపికైన వారిలో 12 మంది బాలికలు,26 మంది బాలురు ఉన్నారని తెలిపారు.ఎన్.సి.సి క్యాడెట్ల ఎంపిక ప్రక్రియకు సహాయ,సహకారాలు అందించిన చిత్తూరు 35(ఏ) ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎన్.వి మోనిష్ మరియు ఎన్.సి.సి విభాగం వారికి కెప్టెన్ ఎన్.నవీన్ కుమార్ మరియు మిట్స్ యూనివర్సిటీ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు .ఎంపికైన క్యాడెట్లను యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి,ప్రో-ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ మరియు అధ్యాపకులు అభినందించారు.

# కమ్మపాలెం గణనాథుడు ఊరేగింపు

సింగల్ విండో చైర్మన్

దశరథ రామానాయుడు (దశ)

**సిద్ధవటం ప్రజా సీమ**



సిద్ధవటం మండలం జంగాలపల్లె గ్రామపంచాయతీ కమ్మ పాలెం గ్రామంలో భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణపయ్యను శనివారం ప్రత్యేక కోలాటాల మధ్య నిమజ్జనానికి తరలించారు మండలంలోని కమ్మ పాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన గణనాథుడు 13 రోజులు విశిష్టమైన పూజలు అందుకున్న గణనాథుడిని ప్రత్యేక కోలాటాల మధ్య నిమజ్జనానికి తరలించారు మధ్యాహ్నం స్వామి వారి మందిరం సమీపాన భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది చైర్మన్ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# పిఠాపురం నియోజకవర్గంలో కనీస వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి

## త్రాగునీరు, రహదారులు, వీధిలైట్లు, పారిశుధ్యంపై శాశ్వత పరిష్కారాలు చూపాలి

### పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**పిఠాపురం : (ప్రజా సీమ )**



పిఠాపురం నియోజకవర్గంలో త్రాగునీరు, రహదారులు, వీధిలైట్లు, పారిశుధ్యం వంటి కనీస వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు సుస్థిరమైన, దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరేలా శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో శాఖల వారీగా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఉన్నారని తెలిపారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ బృంద సభ్యులు వారానికి ఐదు రోజులపాటు నియోజకవర్గంలోని 52 గ్రామ పంచాయతీల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో వాటికి తక్షణ పరిష్కారం చూపాలన్నారు. కనీస వసతుల కల్పనలో ప్రజల సంతృప్తే లక్ష్యంగా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు.ప్రతి గ్రామంలో ప్రత్యేక కార్యాచరణతో పరిశుభ్రమైన వాతావరణాన్ని పెంపొందించాలని, పారిశుధ్య నిర్వహణలో శాశ్వతమైన మార్పు కనిపించేలా క్షేత్రస్థాయి పర్యవేక్షణను పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలోని సుమారు 18 దేవాలయాల్లో మౌలిక వసతుల కల్పన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.పాదగయ ప్రాంత సుందరీకరణ, స్కిల్ హబ్ రహదారులు, సీసీ డ్రైన్లు, మున్సిపల్ పార్కుల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, గొల్లప్రోలు సెంట్రల్ లైటింగ్ పనులకు టెండర్ల ప్రక్రియను పూర్తి చేయడంతోపాటు, ఎఫ్ఎస్‌టీపీ నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం, 14 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రాంట్, 15వ ఆర్థిక సంఘం, పబ్లిక్ హెల్త్, ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల్లో పెండింగ్ పనులను నిర్దేశిత కాలపరిమితిలోగా పూర్తి చేసి, ప్రజలకు ఆయా వసతులను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ప్రతి అభివృద్ధి పనికి స్పష్టమైన లక్ష్యం, గడువు నిర్దేశించుకుని, వివిధ శాఖల మధ్య సమన్వయంతో పిఠాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డీఆర్వో డా. డి. తిప్పే నాయక్, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ రత్నరాజు, డీఎస్‌డీఓ సతీష్ కుమార్, పిఠాపురం మున్సిపల్ అధికారులు, పబ్లిక్ హెల్త్, దేవాదాయ ధర్మాదాయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిరపకాయల వీధిలో రూ.2 లక్షలు పలికిన లడ్డూ ప్రసాదం

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భక్తుల సందడి.. అక్టోబర్ 1న భారీ అన్నదానం





**పిఠాపురం: (ప్రజా సీమ )**

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పిఠాపురం మిరపకాయల వీధిలో ఏర్పాటు చేసిన శ్రీ సిద్ధివినాయక స్వామివారి లడ్డూ ప్రసాదం వేలంలో సుమారు రూ. 2 లక్షలు పలికింది. శ్రీ సిద్ధివినాయక యువసేన, వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 33వ వార్షికోత్సవాల్లో భాగంగా స్వామివారి వద్ద ఏర్పాటు చేసిన లడ్డూ ప్రసాదంతో పాటు స్వామివారి మెడలో అలంకరించిన కరెన్సీ నోట్ల దండలను స్థానిక వ్యాపారులు వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ ఏడాది గణేష్ ఉత్సవాలను 21 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామివారి ప్రసాదాన్ని వేలంలో దక్కించుకుంటే ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసమని, అందుకే లడ్డూ ప్రసాదం వేలంలో పాల్గొనేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. అక్టోబర్ 1న భారీ అన్నదానం: అక్టోబర్ 1న గురువారం ఉదయం 11 గంటల నుంచి స్వామివారి ఆలయం వద్ద సుమారు 5 వేల మందికి భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. వేలంలో లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న భక్తుల చేతుల మీదుగా అన్నదానానికి హాజరయ్యే భక్తులకు ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. అక్టోబర్ 3న నిమజ్జనం: అక్టోబర్ 3న ఉదయం 11 గంటలకు స్వామివారి నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే అక్టోబర్ 4న మధ్యాహ్నం 2 గంటలకు లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు శ్రీ సిద్ధివినాయక యువసేన, వర్తక సంఘం సభ్యులు వెల్లడించారు.

# చరిత్రను తెలుసుకుందాం

## - వారసత్వ సంపదను కాపాడుకుందాం

### - గుర్రంకొండ కోటలో విశ్వం విద్యార్థుల హెరిటేజ్ వాక్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఈ నెల 27న నిర్వహించనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో భాగంగా అన్నమయ్య జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో శనివారం గుర్రంకొండలో హెరిటేజ్ వాక్ నిర్వహించారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం.నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశ్వం ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 120 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గుర్రంకొండ కోట నుంచి కొండపై ఉన్న కోట ప్రాంతం వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గుర్రంకొండ కోట చారిత్రక విశిష్టత,నిర్మాణ శైలి,పురాతన వారసత్వ సంపదను ప్రత్యక్షంగా పరిశీలించారు. చారిత్రక కట్టడాల ప్రాధాన్యతను యువతకు తెలియజేయడంతోపాటు మన వారసత్వ సంపదను పరిరక్షించాల్సిన బాధ్యతపై అవగాహన కల్పించడమే హెరిటేజ్ వాక్ ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం.నాగభూషణం తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని చారిత్రక,సాంస్కృతిక,ప్రకృతి పర్యాటక ప్రాంతాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి ఎం.వెంకటరత్నం,లెక్చరర్ షాజహాన్,కళాశాల అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# గొర్స--కొమరగిరి గ్రామాల్లో జనసేన నాయకుల పర్యటన

## గండ్లు, బ్లాకేజీల పరిశీలన.. తక్షణ చర్యలకు అధికారులతో సమన్వయం

**పిఠాపురం : (ప్రజా సీమ )**

పిఠాపురం ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గొర్స, కొమరగిరి గ్రామాల్లో గోదావరి డెల్టా చైర్మన్ మురాలశెట్టి సునీల్ తో కొత్తపల్లి మండల జనసేన పార్టీ ఇంచార్జ్ రావు అక్షయ్ పర్యటించి ఆయా గ్రామాల పరిస్థితిని పరిశీలించారు. గ్రామాల్లో పలుచోట్ల చిన్న గండ్లు ఏర్పడిన నేపథ్యంలో వాటి పరిస్థితిని పరిశీలించి, సాగరమాల రోడ్డు వద్ద ఏర్పడిన బ్లాకేజీలను సైతం పరిశీలించారు. గండ్ల నివారణకు అవసరమైన ప్రాంతాల్లో శాండ్ బ్యాగ్స్ ఏర్పాటు చేయడంతో పాటు, తక్షణ చర్యలు చేపట్టేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ఈ పర్యటనలో గ్రామ ఇన్‌చార్జ్‌లు లోవబాబు, శ్రీను, జనసేన నాయకులు, మాజీ సర్పంచ్ గంధం అన్నవరం, నాగేంద్ర, మాజీ సర్పంచ్ వీరబాబు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

## - హెలిపాడ్,సభాస్థలి ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే,జిల్లా అధికారులు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తో కలిసి అక్టోబర్ రెండో తేదీన మదనపల్లిలో పర్యటించనున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన హార్టికల్చర్ హబ్ కు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేయనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పర్యవేక్షించే ప్రోటోకాల్ అధ్యక్షుడు పెందుర్తి వెంకటేష్,జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎస్పీ ధీరజ్ కునుబిల్లిలతో కలిసి మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా హెలిప్యాడ్,చంద్ర కాలనీ సమీపంలోని సభ ప్రాంగణ ప్రాంతాలను పరిశీలించారు. జిల్లా అధికారులతో సమీక్షించి కొండామరిపల్లి సమీపంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేసి,చంద్ర కాలనీ ఎదురుగా ఉన్న ప్రైవేటు స్థలంలో బహిరంగ సభకు ఏర్పాట్లను చురుగ్గా ప్రారంభించాలని సూచించారు. 50వేల మందికి పైగా ప్రజలు హాజరయ్యే బహిరంగ సభ ఏర్పాట్లను త్వరగా ప్రారంభించే దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ,సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,జిల్లా అధికారులు ఏపీ ట్రాన్స్కో,హార్టికల్చర్,పోలీస్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.





# ఘనంగా ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం

## - ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యతపై అవగాహన

**వేంపల్లె ప్రజాసీమ:**

ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీ కెమికల్ ఇంజనీరింగ్ విభాగం గ్రీన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ విభాగం -4 సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అధికారిణి కోటేశ్వరి మార్గదర్శకత్వంలో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ, పచ్చిదనం పెంపుదల, ప్రకృతి వనరుల సంరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యతపై అవగాహన కల్పించారు. మొక్కలను నాటి సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో కెమికల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు, విధ్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తొలి వర్చువల్ మీట్ అండ్ గ్రీట్ దిగ్విజయంగా పూర్తి

## - ఎన్ఆర్ఐ టీడీపీ గ్లోబల్ అధ్యక్షులు డాక్టర్ పిల్ గురురాజా హర్షం

## - ప్రవాస ఆంధ్రుల సంక్షేమమే లక్ష్యమని వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

డాక్టర్ పిల్ గురురాజా కువైట్ ఎన్ఆర్ఐ టీడీపీ గ్లోబల్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు,ప్రతినిధులు,సభ్యులతో వర్చువల్ మీట్ అండ్ గ్రీట్ నిర్వహించారు. కువైట్‌లో ఈ కార్యక్రమాన్ని ఏపీ ఎన్ఆర్టీఎస్ గల్ఫ్ కో-ఆర్డినేటర్ కుదరవల్లి సుధాకర్ రావు ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కువైట్‌కు చెందిన ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు,కార్యకర్తలు,సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లి ఆంజనేయులు నాయుడు,కొండమర్రి శ్రీహరి నాయుడు,సృజన్,షేక్ జిలాన్ బాషా,షేక్ ఖదరూన్,గూడే శంకర్ చౌదరి,వీసీ సుబ్బారెడ్డి,పేరూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ పిల్ గురురాజా గ్లోబల్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నిర్వహించిన తొలి వర్చువల్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం అద్భుతంగా జరిగిందని ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు,ప్రతినిధులు,సభ్యులు ప్రశంసించారు. డాక్టర్ పిల్ గురురాజా ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారని,ప్రవాసాంధ్రుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని,పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారని కొనియాడారు.



# ప్రజాసంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం

## - ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి సమక్షంలో పలు కుటుంబాలు చేరిక

**వేంపల్లె ప్రజాసీమ:**



ప్రజా సంక్షేమ పాలన మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఇడుపులపాయకు చెందిన వైసీపీ నాయకులు అన్నారు. శనివారం గండి దేవస్థానం మాజీ ఛైర్మన్ కావలి కృష్ణతేజ ఆధ్వర్యంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సమక్షంలో పలు కుటుంబాలు టిడిపి నుంచి వైసిపిలోకి చేరారు. వీరికి ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇడుపుల పాయకు చెందిన పెద్దింటి చిన్న రెడ్డయ్య, పెద్దింటి బాబు, తుమ్మలూరు కుళాయప్ప, బంగారు గంగయ్య, పెద్దింటి విష్ణువర్ధన్, యంగళ్ల విశ్వనాథ్, మామిళ్లపల్లి చిన్న కుళాయప్ప లు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత డా.వైఎస్ఆర్ పాలన, మాజీ సిఎం వైఎస్ జగన్ పాలన ప్రజా సంక్షేమ పాలన అని కొనియాడారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో పేదల పక్షాన, ప్రజల ముంగిటకే సంక్షేమ పాలన అందించిన ఘనత ఉందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం పేదలను పూర్తిగా విస్మరించిందని, సూపర్ సిక్స్ పథకాల అమల్లో కూడా జాప్యం వహిస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పోతిరెడ్డి శ్రావణ్, గోపి, సుధాకర్, సుకర్ణ, మాజీ ఉపసర్పంచ్ కోలా శ్రీరాములు, మాజీ ఎంపిటిసి ముద్దనూరు హనుమంతు, రామాంజనేయులు, వెంకటరత్నం, పెద్దపాగ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# రానా సమర్పణలో కార్తీక్ సుబ్బరాజు గే లవ్‌స్టోరీ 'డోరతీ'..

## అక్టోబర్ 2న తెలుగులో గ్రాండ్ రిలీజ్!

కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త బోల్డ్ అండ్ ఎమోషనల్ డ్రామా చిత్రం 'డోరతీ' (ఐశీతీశీ్తష్ట్రఎ). ఆస్కార్ అవార్డు విజేత గునీత్ మోంగా నిర్మించిన ఈ చిత్రంలో కీర్తి సురేష్ టైటిల్ రోల్ పోషించగా, సనంత్, రిషికాంత్ కీలక పాత్రల్లో నటించారు. ఇటీవలే తమిళ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తాజాగా తెలుగులోకి రాబోతుంది.

రానా సమర్పణలో కార్తీక్ సుబ్బరాజు గే లవ్‌స్టోరీ 'డోరతీ'.. అక్టోబర్ 2న తెలుగులో గ్రాండ్ రిలీజ్! కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త బోల్డ్ అండ్ ఎమోషనల్ డ్రామా చిత్రం 'డోరతీ' ఆస్కార్ అవార్డు విజేత గునీత్ మోంగా నిర్మించిన ఈ చిత్రంలో కీర్తి సురేష్ టైటిల్ రోల్ పోషించగా, సనంత్, రిషికాంత్ కీలక పాత్రల్లో నటించారు. ఇటీవలే తమిళ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తాజాగా తెలుగులోకి రాబోతుంది.ప్రముఖ నటుడు రానా దగ్గుబాటికి చెందిన 'స్పిరిట్ మీడియా' సంస్థ ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. 1990ల నాటి నేపథ్యంలో సాగే ఈ కథలో సమాజంలోని పక్షపాతాలు, లింగ సమానత్వం, నా+దీూ×ూం మరియు జెండర్ రాజకీయాల చుట్టూ తిరిగే విభిన్నమైన, ధైర్యమైన కథాంశాన్ని కార్తీక్ సుబ్బరాజు ఆవిష్కరించారు. టొరంటో అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమై ప్రశంసలు పొందిన ఈ చిత్రానికి మ్యూజిక్ మాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించడం విశేషం.




## హైదరాబాద్‌లో మెగాస్టార్ చిరంజీవి కొత్త మల్టీప్లెక్స్..

### సంక్రాంతి 2027కి గ్రాండ్ ఓపెనింగ్?



మెగాస్టార్ చిరంజీవి సినిమాలతోనే కాకుండా థియేటర్ వ్యాపారంలోనూ అడుగులు వేస్తున్న విషయం తెలిసిందే. ఆసియన్ సినిమాస్‌తో కలిసి హైదరాబాద్‌లో భారీ స్థాయిలో మల్టీప్లెక్స్ నిర్మాణానికి ఆయన భాగస్వామ్యం కావడం ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా ప్రపంచంలోనే అతిపెద్ద తెరను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోతున్నారనే వార్త బయటకు వచ్చినప్పటి నుంచి నగరంలోని సినీ అభిమానుల్లో దీనిపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. । మెగాస్టార్ చిరంజీవి సినిమాలతోనే కాకుండా థియేటర్ ని పెంచింది. ముఖ్యంగా కు కొంత సమయం పట్టే అవకాశం ఉండటంతో.. ఈలోగా హైదరాబాద్‌లో మరో మల్టీప్లెక్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ఆసియన్ సినిమాస్, చిరంజీవి నిర్ణయించినట్లు తాజా సమాచారం. ఈ కొత్త మల్టీప్లెక్స్‌కు 'ఆసియన్ మెగాస్టార్ సినీప్లెక్స్' అనే పేరు పెట్టనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## 'ది ప్యారడైజ్' వసూళ్లు: రెండో రోజే భారీ డ్రాప్..

### అయినా రూ.100 కోట్ల చేరువకు

### రెండోరోజు భారత్‌లో రూ.14.90 కోట్ల నెట్ వసూళ్లు

### భారత్‌లో మొత్తం నెట్ రూ.61.15 కోట్లు



ప్రపంచవ్యాప్తంగా రూ.98.50 కోట్ల గ్రాస్‌రెండో రోజు ఓవర్సీస్ నుంచి రూ.4 కోట్ల వసూళ్లుఏపీ, తెలంగాణలో ఇప్పటివరకు రూ.56.25 కోట్ల గ్రాస్‌నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' బాక్సాఫీస్ వద్ద కాస్త తడబడింది. తొలిరోజు భారీ ఓపెనింగ్ అందుకున్న ఈ సినిమా.. రెండో రోజుకు వచ్చేసరికి వసూళ్లలో గణనీయమైన డ్రాప్ చూసింది. అయినా ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల క్లబ్‌కు అత్యంత చేరువైంది.సాక్‌నిల్క్ అంచనాల ప్రకారం.. తొలిరోజు భారత్‌లో రూ.34.65 కోట్ల నెట్ వసూళ్లు సాధించిన 'ది ప్యారడైజ్'.. రెండో రోజు రూ.14.90 కోట్లకే పరిమితమైంది. అంటే రెండో రోజు వసూళ్లు దాదాపు 57 శాతం తగ్గాయి. 7,049 షోల ద్వారా ఈ మొత్తాన్ని రాబట్టింది. దీంతో భారత్‌లో సినిమా మొత్తం నెట్ కలెక్షన్ రూ.61.15 కోట్లకు చేరింది. గ్రాస్ వసూళ్లు రూ.72.50 కోట్లుగా ఉన్నాయి.విదేశాల్లో రెండో రోజు సుమారు రూ.4 కోట్ల గ్రాస్ వసూళ్లు వచ్చాయి. దీంతో ఓవర్సీస్ కలెక్షన్ రూ.26 కోట్లకు చేరింది. మొత్తంగా ప్రపంచవ్యాప్తంగా సినిమా రూ.98.50 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాల అంచనా. దీంతో రూ.100 కోట్ల మార్క్‌ను అందుకోవడానికి మరో రూ.1.50 కోట్లు మాత్రమే అవసరం.భారత్‌లో అత్యధికంగా తెలుగు రాష్ట్రాల నుంచే వసూళ్లు వచ్చాయి. ఇప్పటివరకు రెండు రాష్ట్రాల్లో కలిపి రూ.56.25 కోట్ల గ్రాస్ నమోదైంది. కర్ణాటకలో రూ.7.35 కోట్లు, తమిళనాడులో రూ.3 కోట్లు, కేరళలో రూ.57 లక్షలు, మిగతా ప్రాంతాల్లో రూ.5.33 కోట్ల వసూళ్లు వచ్చినట్లు సమాచారం.

# ఫ్లాపులు తట్టుకోలేక పరేషాన్ అవుతున్న బ్యూటీలు!

### ఫ్లాపులతో సతమతమైన కృతి శెట్టి

### చెలాకీగా ఉండే శ్రీలీలకి తప్పని తిప్పలు



పాలరాతి శిల్పం అనిపించుకున్న భాగ్యశ్రీ బోర్సేఅదృష్టం కలిసిరాక తగ్గిన అవకాశాలు వెండితెరపై కథానాయిక అందంగా ఉండాలి .. ఆకర్షణీయంగా అనిపించాలి. దిష్టి చుక్క పెట్టని చందమామలా కనిపించాలి. లేదంటే ఆడియన్స్ నిరాశపడిపోతారు .. నిరుత్సాహానికి లోనవుతారు. తెరపై సమాజసేవలో అలసిపోయిన నాయకుడికి .. ఆ నాయకుడికి విజిల్స్ కొట్టి విసిగిపోయిన ఆడియన్స్ కి కాస్త ఉపశమనాన్ని కలిగించేది హీరోయిన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాంటి హీరోయిన్ అందంగా ఉండాలని అనుకోవడంలోను తప్పులేదు. అభిమానుల మనసు దోచుకుంటూ .. అవకాశాలను అందుకుంటూ .. విజయాలను సొంతం చేసుకోవడం అంత తేలికైన విషయమేం కాదు. ఇక్కడ హిట్టు తప్ప వాళ్లను కాపాడే మరో మంత్రమే లేదు. ఒకప్పుడు హీరోయిన్స్ ఏళ్లతరబడి ఏలుతూ వెళ్లారు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారిపోయింది. ఎంత గ్లామరస్ గా ఉన్నప్పటికీ .. ఎంత టాలెంట్ ఉన్నప్పటికీ రెండు మూడు ఫ్లాపులు పడితే అంతే సంగతులు. మేకప్ కిట్ సర్దుకుని మరో ఇండస్ట్రీకి వెళ్లడం తప్ప మరో మార్గం లేదు. కృతి శెట్టి ఇచ్చిన ఎంట్రీ మామూలుగా లేదు. ఫస్టు మూవీతోనే 100 కోట్ల బ్యూటీగా మార్కులు కొట్టేసింది. అరుదైన ఫీట్ గా చెప్పుకునే హ్యాట్రిక్ హిట్ ను దక్కించుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇక కుదురుకున్నట్టే అనుకునేంతలోనే పరాజయాల పలకరింపు మొదలైంది. అప్పటి నుంచి కృతి శెట్టి ఇక్కడ కనిపించలేదు. ఆ సమయంలో వరుస విజయాలతో చెలరిగిపోయిన శ్రీలీలకి కూడా ఆ తరువాత ఫ్లాపులు తప్పలేదు. ఆమె జోరు తగ్గడానికి కూడా ఎక్కువ సమయం పట్టలేదు.ఈ నేపథ్యంలోనే విశాలమైన కళ్లతో విన్యాసాలు చేసుకుంటూ భాగ్యశ్రీ బోర్సే తెరపైకి వచ్చింది. అమ్మాయి గ్లామర్ కి వంకబెట్టవలసిన అవసరం లేదని ఆడియన్స్ అనుకున్నారు. కుర్రాళ్లంతా కూడబలుక్కుని ఆమె అభిమానుల జాబితాలో చేరిపోయారు. కానీ సక్సెస్ అనేక విధాలుగా ఆ ఎ ొ ం తో

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: